# మనసు చేసిన మోసం!

'యామినీ సరస్వతి'

నిద్రలేని శివరాత్రికి ప్రతి ఏటా జాగరణే అన్నట్లు దగ్గర్లో ఉంది కదా అని ప్రతి సంవత్సరం వద్దు వద్దు అనుకుంటూనే నేను మహానంది వెడుతూ ఉంటాను. బహుశా ఆ క్షేత్రం చుట్టు పట్ల ఉండే ఆహ్లాదకరమైన ఆరణ్యక వాతావరణమూ, ప్రశాంతంగా, నిశ్శబ్దంగా నిదురబోతూ ఉన్నట్టుండి మేల్కొని గంగలా మహా పట్టణంలా వెలిగిపోయే అత్యాశ్చర్యకరమైన మార్పూ నన్ను ప్రతి సంవత్సరం చతుర్దశీ, అమావాస్యా, ప్రతి సత్రంలో అక్కడ గడిపేందుకు లాక్కెడుతూ ఉండవచ్చు.

అలాగే ఈ సంవత్సరం కూడా బయలుదేరాను. ఆ మూడు రోజులకే సరిపడ్డ పుస్తకాలూ, గుడ్డలూ, ఫస్ట్ ఎయిడ్ కిట్, కెమెరా, రేడియో కార్స్టర్, ఫలహారాల బుట్టా కార్లో పెడుతూ "బాబుని కూడా తీసుకెడతారా?" అంది హైమ.

"ఊహూఁ."

ఓ క్షణం ఆగి కారుని పరిశీలించి చూసి, "అన్నీ సర్దావు కదా?" అని అడిగింది మళ్లీ.

"ఊఁ."

మరి కొన్ని క్షణాల నిశ్శబ్దం తరవాత స్టీరింగ్ మీద చెయ్యి వెయ్యబోతూ, "ఇక వెళ్లిరానా?" అన్నాను.

తల ఊపింది.

స్టార్టింగ్‌లో ఉన్న కారుని ముందుకి నడపబోతూ ఉండగా, "పోనీ, నన్నూ రమ్మంటారా?" అని అడిగింది.

ఆమె ముఖాన్ని పరిశీలించి చూశాను.

ఆమె ఇదివర కెన్ని పర్యాయాలో చూసింది మహానంది. అయినా, ఎందుకో వస్తానంటూంది. బహుశా అక్కడ నా అవసరాలు చూడటానికే అలా అంటూ ఉండవచ్చు.

నేను అదో తరహా మనిషిని. వేళకి నిద్రాహారాలు సమకూర్చుకోవాలనే తహ తహ లేదు సరికదా, కావాలన్న కాంక్ష కూడా లేదు. ఏ ధ్యాసలో పడితే ఇహ అదే ధ్యాస. విశ్వనాథ వారి నవల ఏదయినా చేతి కందుకుంటే సామాన్యంగా పూర్తి చేయందే వేరే పని చూడను. అలా ఒక్కో సారి పగటి భోజనం రాత్రికే అవుతూంటుంది. అలాటప్పుడు ఆమె వచ్చి పిలిచి భోజనం ముద్దలు ముద్దలుగా, ముద్దు ముద్దుగా పెడితేనే కాని అవదు. ఓ చేతిలో పుస్తకం, దాని పైనే కళ్లు. మరో చేతితో ఆమె పెట్టే అన్నం ముద్ద. యాంత్రికంగా కడి పాత్రం నోటి వద్దకు వెళ్లి పని పూర్తి చేసుకుని తిరిగి ముందుకు సాగుతూ ఉంటుంది. క్రికెట్ కామెంటరీ వింటూ ఉన్నా అంతే!

అందుకని భోజనం విషయం చూడటానికయినా తను వెంట వస్తానంటూంది. అంతే కాదు, రాత్రులు కూడా అంతే! ఏ 'స్వీట్ హోమ్' లాంటి నవలో చేతి కందుకుంటే ఆవిడ స్విచ్ ఆఫ్ చేసి అర్ధరాత్రి దాటిందనే వరకూ గుర్తుండదు. మాటేకాదు, కళా పూర్ణోదయం వంటి సాహిత్య నవలా గ్రంథం చేతి కందుకున్నా అంతే! ఇవన్నీ నేను ప్రయాణ మయినప్పుడల్లా ఆవిడ దృష్టికి ఆనుతూ ఉంటాయి. కానీ, ప్రతి సంవత్సరం వెంట నాగరాజు



చూస్తూ ఉండేవాడు. నా ధ్యానం చెదిరి భగ్నం చేయటానికి ఇంద్రుడు పంపిన అప్సరసలా 'సార్' అనే పిలుపుతో నన్ను పొడుస్తూ ఉండేవాడు. నా డీ సంవ త్సరం శ్రీశైలం వెళ్ళాడు.

"భయం లేదులే. బాబుని, బేబీని జాగ్రత్తగా చూస్తూ ఉండు. నాకేం ఫరవాలే"దన్నాను నవ్వుతూ.

ఆమె కూడా నవ్వింది.

కానీ, ఆ నవ్వులో ధైర్యం లేదు. భయం ఉంది. అనుమానం ఉంది. అనురాగం ముఖాన్నే కాక, భయాన్ని కూడా సృష్టిస్తుంది కాబోలు.

"వెళ్ళిరానా?"

తల ఊపింది.

సహజంగా నేను మితభాషిని. తొలి రోజులలో ఆవిడ చాలా ఎక్కువగా మాట్లాడేది. కానీ, నా మితభాషణవల్లా, మౌనభాషణ వల్లా తనూ మితభాషి అయింది. చాలా మాటలు సంజ్ఞల ద్వారా, నవ్వు ద్వారా చెపుతుంది. ఓ విధమైన నేత్రావధానం రోజూ చేస్తూ ఉంటాం మేము.

ఇహ ఆలస్యం ఎందుకని కారుని ముందుకి కదిలించాను.

• • •

ఆ రోజు మహా శివరాత్రి.

చలి చాలా ఎక్కువగా ఉంది ఉదయం నించి. తెలతెల వారకముందే? తెల్లవారుఝామున మూడింటికే లేచి కోనేట్లో స్నానం చేసి తరవాత అభిషేకం చేశాను. ఆ రోజు అదృష్టం కొద్దీ మా ఊరి స్కూల్లో సైన్సు మాస్టరు నారాయణశెట్టి కనిపించి తన బంధువు ఇంట్లో నాకు బసా ఏర్పాటు చేస్తా, అని పూజ సమయంలో కాళీ(?)నంత ఆదిం చాడు. విధి అనుకూలిస్తే అదృష్టం ఇలాగే వస్తుంది కాబోలు అనుకున్నాను.

స్వామి వారి తీర్థ సేవన తప్ప ఇంత వరకూ ఏమీ పుచ్చుకోలేదు. ఉపవాసం ఉండి అర్ధరాత్రి లింగోద్భవకాలంలో మళ్ళీ అభిషేకం చేసి మరురోజు ఉదయం ఎనిమిది ప్రాంతంలో అన్నవ్రతంలో పారణ చేసే అలవాటుంది నాకు.

సాయంత్రం నాలుగు అవటం వల్ల, కెమెరా మెడ తగిలించుకుని అలా బయటికి వచ్చాను. కృష్ణనందికి వెళ్ళే మార్గాన నడుస్తున్నాను. అక్కడ జనసందోహం చాలా తక్కువ.

కొద్ది దూరం వెళ్ళేసరికి జనం గుంపుగా కనబడ్డారు. మార్గమధ్యాన ఆ గుంపు దరికి చేరుకున్నాను. దాదాపు వంద మంది మధ్యన ఓ అమ్మాయి నాట్యం చేస్తూంది. పక్కన గ్రామఫోను పాడుతూంది. ఆ పాటకి లయబద్ధంగా నృత్యం చేస్తూంది ఆ నర్తకి.

వయసు దాదాపు ఇరవై ఉండవచ్చు. చక్కని శరీర సౌష్ఠవం. మంచి రంగు. తీర్చి దిద్దిన కనుముక్కు తీరు. అందంగా ఉంది. నాట్యం కూడా సహజంగా, అంగాంగ ప్రదర్శన లాగా లేకుండా ఫరవాలేదనిపిస్తూంది. అందుకే కాబోలు చుట్టూరా ఉన్న జనం ఏమీ అల్లరి చిల్లరి వేషాలు వేయకుండా శ్రద్ధగా చూస్తూ ఉన్నారు.

రికార్డు అయిపోయింది.

మరో రికార్డు వేసేలోపుగా ఓ వారగా నిలుచుండి ఊపిరి తీసుకుంటూంది ఆ అమ్మాయి. వలయంగిములో(?) లాగే నిలుచున్న తీరులో కూడా అందంగా కనిపించటంతో కెమెరా క్లిక్ మనిపించాను.

ఆ అమ్మాయి ఆ విషయం గమనించినా ఏమీ అనలేదు. బహుశా నా వంటి నాగరికుడు తన ఫోటో దాచుకోవటంలో తప్పు లేదనుకుంది కాబోలు.

జనం గమనించినా అన్యవధిగా తిరిగి పాట ప్రారంభం కావటంతో దీన్ని మరచిపోయారు. ఈ పర్యాయం సినిమా పాట కాకుండా పట్టి మ్యూజిక్ ఉన్న రికార్డు వేయటంతో చాలా ఆనందంగా నృత్యం చేస్తూంది ఆ అమ్మాయి. లిప్ మూవ్‌మెంట్ చూసుకొంటూ నాట్యం చేయటం కష్టమే కదా?

చాలా చక్కగా అభినయిస్తూంది. బహుశా నా వంటి ఆరాధకులు కనిపించటం వల్ల ఇన్స్పిరేషన్ కలిగి ఉండవచ్చు. ఓ వలయంగిము మళ్ళీ కెమెరాలో కెక్కింది.

బాగా ఆనందిస్తున్నారు జనం.

ఆ రికార్డయిపోయింది.

మళ్ళీ ఏదో సినిమా పాట వెయ్యబోతూన్న అతనితో—"రంగయ్య మామా! ఆ సినిమా పాట తీసేయ్! క్షేత్రయ్య పదం రికార్డు వేయ్" అంది.

ఆ నవిలో మునిగా డతను.

బహుశా ఈ కాంప్లిమెంటరీ నన్ను ఉద్దేశించేనేమో? నర్తకి చాతుర్యం గ్రహించేవాడు నేనే కదా విలువ గుర్తించేది అనే ఉద్దేశ్యంతోనే నాకు తృప్తి కలిగించాలని ఆవిడ అలా అని ఉండవచ్చు.

"ఒక్కసారికే ..."

నాకు చాలా ఇష్టమైన పాట.

పరవశించి పాట విన్నాను. ఒళ్ళు మరిచి కనులప్పగించి నాట్యం చూశాను. మంచి నాట్యగత్తె ననిపించింది.

పాట అయిపోయాక ప్రోగ్రా మయిపోయిందని ఓ పళ్ళెం అందుకుని చుట్టూరా తిరిగింది. ఎవరు తోచినంత వాళ్ళు వేస్తున్నారు. రూపాయినోట్లు, చిల్లరతో పళ్ళెం నిండుతూంది. ఒక్కొక్కరే డబ్బు వేసి వెళ్ళిపోతున్నారు. ఏమీ వెయ్యలేని అశక్తులు, లోభులు మెల్లిగా జారుకుంటున్నారు.

నా వద్దకు వచ్చింది. నా వేపు చూసింది. నవ్వింది. పళ్ళెం చాచింది. ఓ క్షణం అలాగే చూసి జేబులో చేయి వేసి చేతి కందిన నోటుని పళ్ళెంలో వేశాను.

## నాడే స్వాతంత్ర్య దినం!

### 'విమలశ్రీ'

ఆ రోజు స్వాతంత్ర్య కన్య
పరుల కబంధ హస్తాల నుండి
విడివడి
పరుగెత్తుకు వచ్చి మన
కరాలందు వ్రాలిన రోజు
పరాయి వాడి
పాలనలో
దుర్భర వేదనతో
అశ్రుసిక్త నయనాలతో
జ్వలిత నేత్రాలతో
ఒళ్ళు తెలియని ఆవేశంతో
తెల్లవాడి నెదిరించిన జనత
విజయగర్వంతో
నవ్విన రోజు.
నాటి నుండి
నేటి వరకు
ఇరవయ్యారేళ్ళ స్వేచ్ఛా జీవితంలో
ఏది సౌభాగ్యం నాటి స్వప్నం?
ఏదిగిం దేమిటి చేస్తాం?
ఎటు చూసినా దౌర్భాగ్యం!

స్వాతంత్ర్యం వస్తే
చల్లగా బ్రతుకవచ్చునుకున్నాము
బ్రతుకుతూనే ఉన్నాము
ఒకరి నొకరం
కాల్చుకు తింటూనే ఉన్నాము.
పురోగమనానికి సంకేతంగా
ధరలు కాస్త పెరిగిపోయాయి
ధరలు పెరిగిన మార్కెట్టులో
దగాపడిపోతున్నాడు సామాన్యుడు
నీతిని పి. డి. చట్టం క్రింద బంధించి
అవినీతి అంతటా రాజ్యం చేస్తున్నది.
న్యాయం మూగదైపోయింది.
అన్యాయం చేసే పనులను
అరికట్టలేకపోయింది.
అహంకారం
స్వైర విహారం చేస్తున్నది
ప్రతి గుండెలో అమాయ
చితిలాగా జ్వలిస్తున్నది
ఈ చీకటి వదిలే ఆశ లేదు
ఆకలి బాధల వింత పాట
దానవత్వం మంటకలిసి
మానవత్వం మింటి కాదు
చీకటులే తొలగిపోయి
వేకువ కిరణాలు విచ్చి
వెలుగు జగతి నిండునాడు
విలువ మనిషికి పెరుగునాడు
స్వాతంత్ర్య దిన పర్వ మపుడు
జాతికి పురోగమన మపుడు!

మాముకుని తెల్లబోయి "సార్!" అంది.

అప్పుడు చూశాను పళ్లెం వేపు. వందరూపాయల నోటు. నవ్వాను. నాకు తెలిసే వేశానన్న విషయం ఆమెకి తెలియక భ్రాంతి పడింది. నేను చూసింది పొరపాటున ఒక్క రూపాయి వేశానేమో నని! ఇంతటి రసికుడు కూడా రూపాయి వేశాడేమో అని చూసిందేమో నను కున్నాను.

కానీ, ఏ అయిదో పదో ఆశించి నందుకు వందరూపాయలు దొరకటం ఆశ్చర్యం కలిగించి ఉండచ్చు.

"అవును. తెలిసే వంద ఇచ్చాను."

వంగి నమస్కరించింది. పాదాలపై కన్నీరు జారింది. నిస్సందేహంగా అవి ఆనందబాష్పాలే!

తరవాత చేతులు జోడించి నిలుచుంది. అంతటి సాత్త్వికాభినయం చూపగలిగిన నర్తకి ఎందు కిలా వీధి నాట్యం చేస్తోందా? అనుకుంటూ మళ్ళీ కెమెరాకి పని కల్పించాను. నేను ముందుకు వెళ్లాలని కదలటంతో ఆమె, ఆమె మనిషి నమస్కరించి సెలవు తీసు కున్నారు.

* * *

ఇంకొస్త దూరం సాగేసరికి మళ్ళీ ఓ డాన్స్ పార్టీ కనిపించింది. చుట్టూ దాదాపు రెండు వందల మంది జనం గుమిగూడారు. మూద్దామనిపించి సమీపించాను. నన్ను చూసి దారి వదిలారు కొందరు. ముందు వరసకి చేరుకున్నాను. ఓ నాట్యకత్తె, మరో యువకుడు నాట్యం చేస్తున్నారు. ఓ విషయం బోధ పడింది. ఇక భరించలే మనిపించింది, ఆ అసభ్య శృంగారాన్ని. ఆమె, అతడూ కూడా చేస్తూన్న అంగాంగ ప్రదర్శనాన్ని చూసి అంతా పులకించిపోయి కేకలేస్తున్నారు, ఈలలు వేస్తున్నారు. 'ఛీ ఛీ' అనుకుని వెనుదిరగబోయాను. అంతలో నాట్యం ముగించి పళ్ళెం ముస్తైత్తుకుంటున్నారు. తలా పావలా, అర్ధా వేయటంతో పళ్లెం నిండిపోయింది.

నా వద్దకి వచ్చారు. ఓ రూపాయి వేసి వెనుదిరిగాను.

అంతా వెడుతూ ఉండడంతో నేనూ కదిలాను. దాదాపు నిర్మానుష్యమైంది ఆ స్థలం.

"బాబుగారూ!".

ఆగిపోయాను పిలుపుకి.

ఇద్దరూ వచ్చి మళ్ళీ చెయ్యి చాచారు.

"ఏం?" అన్నాను విసుగ్గా.

"బాబుగారూ! ఆ లక్ష్మికి వంద ఇచ్చేసి నాకు రూపాయి ఇవ్వటంధర్మమా?

ఇదెక్కడి మాట? ధర్మానికి కూడా రూల్సున్నాయా? అనుకుని తలఎత్తి ఆమె ముఖంలోకి సూటిగా చూశాను.

పిడుగు పడ్డట్టైంది!

ఎవరు?

ఎవరు?

స్మృతి విదిలించి కొట్టింది. గుర్తు కొరడాని ఛెళ్ మనిపించింది.

ఇహ అక్కడ ఆగలేక అసహ్యంతో చరచరా వెళ్లిపోయాను, గదివేపు.

* * *

గది చేరినా ఆలోచనలు తరుము తూనే ఉన్నాయి. భ్రష్టస్యకా నా గతిః అన్న పాదమే గుర్తుకి వచ్చి మనస్సుని రంపపు కోత పెడుతూంది. ఆ నాటి ఆమె గుణాలు, ఆమె శీలం, ఈ నాటి ఈమె-ఛీ! ఛీ! అనుకోవటానికే అసహ్యంగా ఉంది. కానీ, ఆలోచనలు జిడ్డులా అంటుకుని వదలటం లేదు.

ఎవరో తలుపు కొట్టటంతో నెమ్మదిగా లేచి వెళ్లి విసురుగా తలుపు తీశాను.

ఆ యువకుడు.

కనుబొమలు ముడివడటంతో అతడు వెనక్కి తగ్గాడు.

"ఏం?"

"చిన్న మాట." నంగి నంగిగా అన్నాడు.

"చెప్పు ... ఏం కావాలి?" కోపాన్ని అణుచుకుంటూ అడిగాను. వెళ్లి నిప్పుల్లో పడ్డ కట్టెది దోషం కానీ నిప్పుది తప్పేముంది అనుకున్నాను మనసులో.

"ఆ అమ్మాయి..."

"ఊఁ?"

"మిమ్మల్ని చూడాలంటోంది."

"ఎందుకు?"

"మాట్లాడాలట."

"ఏమిటి మాట్లాడటం?"

"... ..."

"చెప్పు."

"ఈ రాత్రి ఇక్కడే ఉంటుందట."

"ఊఁ"

"పంపించండి."

"వెళ్ళు." అన్నాను.

వెంటనే "మా ఇష్టం వచ్చినంత ఇవ్వండి" అన్నాడు.

"నా అసహ్యమంతా వెళ్లగక్కాను.

అతను వెనుదిరిగి వెళుతున్నాడు.

ఆ క్షణంలోనే ఓ ఆలోచన వచ్చింది.



వాద్య వాదనం ( కోణార్క్ )

ఫొటో—పి. వి. ధీర్ ( ఒరిస్సా )

"మిస్టర్!"

వెనుదిరిగి ఆశగా చూశాడు.

"ఇలా రా."

దగ్గిరికి వచ్చాక "ఎంత కావాలి?" అన్నాను.

ఆ మాటతో అతనికి అందల మెక్కి నట్టై "మీ దయ" అన్నాడు.

"అంటే పాతికా? ఏభయ్యా? వందా?"

"మీ ఇష్టం."

"సరే, వెళ్ళు."

"ఎప్పుడు రమ్మంటారు?"

వాచీ చూసుకున్నాను. ఆరు కావస్తోంది.

"ఓ అరగంటలో వస్తుందా?"

"తప్పకుండా."

"వెళ్ళు."

వెళ్లబోతూన్న అతన్ని ఆపి, "ఇదిగో... నీవు వెంట రావద్దు" అన్నాను.

తల వంచుకుని అలాగే నన్నాడు అతను.

* * *

ఆ అరగంటా నరకం అనుభవించాను. ఏం మాట్లాడాలి? ఏమడగాలి? ఏమీ పాలుపోవటం లేదు. చివరికి ఎందు కిలా దిగజారిందో అడగాలనుకుని అదే నిర్ణ యించుకున్నాను.

సరిగా ఆరున్నరకి వచ్చింది.

గదిలోకి రాగానే తలుపు వేశాను.

నేను వెళ్ళి మంచం మీద వాలాను. తలుపుకు ఆనుకుంది ఆమె.

క్షణాలు సెకన్లై, సెకన్లు నిమిషాలై, నిమిషాలు గంటని చేరుకోబోతున్నాయి. నిశ్శబ్దం తాండవిస్తూ ఆలోచనల దాడి జరుగుతూంది.

చివరికి "ఎందు కిలా అయ్యావు?" అన్నాను.

నా కళ్లలోకి సూటిగా-చూసి చూసి, "మీకోసం" అంది.

"నాకోసమా!" ఆశ్చర్యపోయాను.

సమాధానం లేదు. మళ్ళీ నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది.

"ఇంత పతనమా!"

సమాధానం లేదు.

"ఈ స్థితిలో నా కెందుకు కనిపించావు? నీవు చనిపోయా వనుకున్నాను. నీ స్మృతులు తీయగా బాధగా ఉండేవి. ఇప్పుడు ... ఇప్పుడు చిత్రవధ అనుభవిస్తున్నాను — తెలుసా?" ఉబుకుతూన్న కన్నీటిని బలవంతంగా ఆపుకున్నాను.

దానికీ సమాధానం ఇవ్వలేదు.

"నిజం చెప్పు. ఇక్కడి కెందుకు వచ్చావు?"

"మీతో కలిసి ఉండటానికి."

"నా విషయం తెలుసు కదూ? నే నెలా అంగీకరిస్తా ననుకున్నావు?"

"ఆశ."

"ఎవరికి?"

"ఇద్దరికీను."

"నాకూనా?" కోపంగా అడిగాను.

"అవును. ఆ రోజులలో నాకోసం ఎంత తపించారో నాకు గుర్తుంది. ఈ రోజుకీ ఆ తపన చావదని నాకు తెలుసు."

"నిజమే. కానీ, పొరబడ్డావు. ఆ నాటి అనాఘ్రాత పుష్పాన్ని కోరి ఉండవచ్చు. కానీ, ఈ నాటి దుమ్ములో దొరలాడు తూన్న గులాబీని ఎలా అందుకుంటా ననుకున్నావు?"

"ప్రలోభం దేన్నయినా జయిస్తుంది."

"ఛీ! ఛీ! ఇక చాలు. వెళ్లిపో."

"నా కిరాయి ఇవ్వండి."

అసహ్యంతో అయిదు వంద రూపాయి నోట్లు విసిరాను.

ఒక్కటి మాత్రం అందుకుని మిగతా నాలుగూ ఏరి టేబిల్‌పై పెట్టింది.

ఓ క్షణం ఆగి, "ప్రతిఫలం వద్దా?" అంది.

"ఛీ! ఛీ! వెళ్లిపో అంటే సిగ్గు లేదా?"

"అన్నీ వదులుకున్నాను మీకోసం ఈ నాడు."

"ఎందుకు?"

"కనీసం ఓ రాత్రి మీతో గడి పేందుకు!"

"అందుకు ఇదా మార్గం?"

"గత్యంతరం లేదు. మీ సంగతి నాకు తెలియదా?"

"ఇదా తెలుసుకున్నది?"

"కాదు."

"మరి?"

"నా పై మీ ప్రేమ."

నిట్టూర్చి, "ఇహ నన్ను హింసించకు. నీపై నా కున్న ప్రేమకి ఇది ఫలితం కాదు" అన్నాను బాధగా.

జవాబు లేదు.

"వెళ్లిపో."


"ఇహ నాకు చావే దిక్కు."

"ఎందుకు?"

"దేన్నయితే ఆశించి మీ చేత ఇలా అనిపించుకుంటున్నానో అది దక్కక పోయాక మరెందుకు బ్రతకాలి?"

"అవును... ఇద్దరమూ చద్దాం." క్షణంలో వచ్చిన ఆవేశం నిర్దేశించింది.

"మీ రెందుకు ... భార్యా ... పిల్లలూ."



**లాలింపు**

చిత్రం—జి. గోపాలరావు (గుంటూరు)

"అవన్నీ అక్కర్లేదు."

"మరి..."

"మనం బ్రతకకూడదు— అంతే."

మళ్లీ కొద్దిసేపు నిశ్శబ్దం.

"అయితే, చంపండి. ముందు నన్ను చంపి తరవాత మీ ఇష్టం."

"అలాగే. అదిగో ఆ ఎలెక్ట్రిక్ తీగ అందుకో. స్విచ్ వేస్తాను."

కదిలింది ఆమె. నా నిర్ణయానికి ఇక తిరుగు లేదు. 'ప్రేమ చావనీ' అనుకున్నాను.

ఆమె తీగని పట్టుకుంది. స్విచ్ వద్దకి వెడుతూన్నాను.

అంతలో బయట చప్పుడైంది.

"ఎవరు?"

"నేనే." ఎవరో స్త్రీ.

"అంటే?"

"తలుపు తీయండి. తెలుస్తుంది."

"అక్కర్లేదు. వెళ్లండి. ఇప్పుడు వీలు కాదు."

"డాక్టరు గారూ, చాలా అత్యవసరం. ప్రాణం మీదికి వచ్చింది. త్వరగా తలుపు తీయండి."

ఆ క్షణంలో నాలోని డాక్టరు మేల్కొని తలుపు తీశాడు.

ఎదురుగా...

ఆ నర్తకి.

తలుపు తీస్తూనే ఆమె లోపలికి వచ్చి తలుపు వేసింది.

"ఏమిటిది?" గర్జించాను. "అంతా నజాతీయులా" అన్నాను కోపంగా.

ఆ మాటకి నవ్వి, "అవును, బాబూ, అందుకే మీ కోసం ఈ వేషాలన్నీ" అంది.

"ఏమిటి? వివరంగా చెప్పు."

"అయితే, వినండి. ఆవిడ ఎవరో నాకు బాగా తెలుసు. మీకూ తెలుసు. నిప్పుకు చెద అంటుతుందా—మీ భ్రమ కానీ? మీ పూర్వ ప్రణయం నాకు తెలుసు. ఆ భగ్నత కూడా ఎరుగుదును. చాలా ఏళ్ల తరవాత ఆవిడలో మీతో కనీసం ఓ రాత్రి అయినా సంసారం చెయ్యాలనే కోర్కె బలీయమైంది. నాతో చెప్పింది. నేను మీ ఊరు వెళ్లి విష యాలు అన్నీ కనుక్కున్నాను. అక్కడ మీరు లేరని, పొలాలు అన్నీ అమ్మేసి ప్రాక్టీసు మానుకుని, ఇక్కడకు వచ్చి నంద్యాల ప్రాంతంలో వ్యవసాయం చేయిస్తూ పేదలకు ఉచిత వైద్యం చేస్తూ నిర్లిప్తంగా బ్రతుకుతున్నారని చెప్పాను. మీ విషయాలు ఇక్కడ కూడా విచారించి అన్నీ కనుక్కున్నాను. ఇలా తప్ప వేరు మార్గాన మిమ్మల్ని పొందడం అసంభవం అనుకుంది. పిచ్చిది. నేను చెపితే నా మాట వినలేదు. లోకం చెప్పు కునే మాటలు వింది. ధనం ఉంది. కారుఉంది. వయసుఉంది. వియోగానలం విరహం రేపి మిమ్మల్ని వ్యసనాలకి బానిస చేసిందనుకుంది. వెర్రిది. చివరికి ఆమె ఊహ మీ వివాశానికి దారి తీసింది. ఇదీ కథ."

ఓ క్షణం ఆగింది. విభ్రాంతుడి నయ్యాను అది విని.

మళ్లీ అంది ఆమె: "ఓ నాడయినా మీతో సంసారం చేయాలనే తపన ఇలా చేసింది, బాబూ. నేను భరతనాట్యం ప్రదర్శనాలు ఇచ్చేదాన్ని. మా స్నేహం దృష్టిలో ఉంచుకుని ఇలా వేషాలు వేశాము ఈ రోజు."

వెక్కివెక్కి ఏడుస్తూంది ఆమె.

"ఎంత అపార్థం చేసుకున్నాను!"

దగ్గరగా వెళ్లాను. చిబుకం ఎత్తి, "నన్ను మన్నించవా" అన్నాను పూడుకు పోతున్న గొంతుకతో.

కన్నీళ్లతో గాద్గదికంగా "వేణూ" అని హత్తుకుపోయింది.

వెచ్చ వెచ్చగా ఉంది కౌగిలి... హాయిగా, తృప్తిగా ఆమె వీపు నిమురు తూన్నాను. నిమిషాలు గడుస్తున్నాయి. మాటలు లేని మధుర భావనలు పెనవేసుకుంటున్నాయి.

• • •

"ఏమిటండీ కలవరిస్తున్నారు ... ఈ రోజు మహానంది వెడతానన్నారే" అని కుదుపుతూంది హైమ.

ఎంత చిత్రమైన కల!

ఇది నిజమౌతుందా?

కల కల్ల కాకపోతుందా?

భారమైన మనస్సుతో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెడుతూ "ఈ సంవ త్సరం నీవు కూడా వచ్చేయ్" అన్నాను బలహీనంగా. *